ఆర్థికరంగం

ధరల స్థిరీకరణ సమస్య

ప్రభుత్వ వైఫల్యంపై ఒక సమీక్ష

"1955 తరువాత పెరుగుతూ వచ్చిన ధరల తరలవలనే ఈ సమస్య వచ్చిందని అంటే దానినంతకూ తేలికగా తీసుకోడానికి సిద్ధమే అయినప్పటికీ సమస్య చేయడం మాత్రం తప్పు, చాలా 'ఫ్యాక్టా రహితమూ కూడా" అని ధానిన్రెహూ ఉద్యోగుల సమ్మెపై గస్టు 10 వ తేదీన లోక్‌సభ చర్చకు సమాధానం ఇస్తూ అన్నారు

"కార్మిక విధానంపై, ధరల విధానంపై మనం చర్చించుకుందామంటూ రాశాడు. చర్చ జరుపుదాము. కాని ఇటువంటి సమ్మె చేయడం ఏమిటి? ఈ సమ్మె దేశాన్ని తలక్రిందులు చేయదా? ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేయదా?" అని ఆయన ప్రశ్నించారు.

ఆమరునటి రోజునే ఢిల్లీలో పత్రికా లేఖకుల గోష్ఠి జరిగింది. అందులో ధరల సమస్యపై విలేకరులు ప్రధాని నెహ్రూను అనేక ప్రశ్నలు వేశారు. దీనికు సమాధానం చెబుతూ ధరలు అదుపులోకి తేవడమే తమ అభిమతమని శ్రీ నెహ్రూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ధరలు అదుపునకు అనేక మార్గాలున్నాయనీ, వాటన్నిటిని అవలంబించి, పరిశీలించి, ఉపయోగించాలనిఅన్నారు. "నా అభిప్రాయంలో ఉత్పత్తిదారుకు నిర్ణయదారుకు పోటీపెట్టి "రైతాంగం ఎప్పుడు చూస్తే ఇహారధాన్యాలకు ధరలుండాలి దినుసుదారు ఎప్పుడూ "అల్లాఉండకూడదు" అని అన్నారు "అయితే ఈ ధరలపెరుగుల ఫలితమంతా ఉత్పత్తిదారునకు కలిగేటట్లు చేయడం తేలికదా?" అని ఒక విలేకరి అంటే అప్పుడు మాత్రమే శ్రీ నెహ్రూ "ధరల పెరుగుదల" ప్రసక్తి తెచ్చి "ధరల పెరుగుదల ఫలితమంతా ఉత్పత్తిదారుకు పోనూమాటనిజమే. మధ్యవుండే వారులు ఈ ధరల పెరుగుదలవల్ల లాభపడుతారు. అందుచేతనే అంతా నిర్మాణమూ సహకార సంఘాలకు అప్పగించేసి సంతృప్తికరమైన ఏర్పాటు జరగడం" అన్నారు

(ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 11)

శ్రీ నెహ్రూ ఈవిధంగా ఎర్రకోటలో గోష్ఠిలో మాట్లాడిన తరువాత ఆగస్టు 16 వ తేదీన ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి అహ్మదాబాద్‌లో మాట్లాడుతూ "ధరలు పెరిగిపోవడం ప్రజల చేతులలోనే ఉంది ప్రభుత్వాన్ని పరిమితంచేయడం, తద్వారా అదుపులు అధికం చేయడం ధరల పెరుగుదలను అరికట్టడానికి ఒకమార్గం" అన్నారు "ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగినప్పటికీ ధరలు పెరిగిపోవడానికి కారణం ప్రజల కొనుగోలు శక్తి ఎక్కువగా ఉండటమే ఈ పరిస్థితులలో ప్రభుత్వాన్ని నిందించి లాభం లేదు" అని ప్రజలపై ఒక విసురు విసిరారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె జరిగిన తరువాత, ఆ సమ్మెకు ప్రధాన కారణాల్లో ఒక కారణమైన అధికధరల గురించి శ్రీ ప్రధాని, దేశ ఆర్థిక మంత్రి చెప్పిన పైమాటలు చూసినప్పుడు నిజంగా ఇది బాధ్యతగల్గిన వారు చెప్పవలసి మాటలేనా? అని ఆశ్చర్యం కలుగుతుంది. అసలు ఈ సమస్యకు ఇవ్వవలసినంత ప్రాముఖ్యత ఇచ్చి జాగ్రత్తగా ఆలోచించారా? పరిష్కార మార్గాలను కనుగొనడానికి యత్నించారా? తాము చెప్పిన ప్రణాళిక ఆశయాలకు కట్టుబడే ఈ మాటలు చెబుతున్నారా? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

ధరల పెరుగుదల కారణాలు దాస్తే దాగుతాయా?

1. మొట్టమొదటి విషయం పైకేటు బ్యాంకులు చట్టవ్యాపారులకు నిల్వవ్యాపారస్తులకు విచ్చలవిడిగా అప్పులు ఇచ్చిన విషయమూ, తద్వారా నిత్యజీవితావసరాల వస్తువుల ధరలు పెరిగిపోతున్న విషయమూ ప్రధాని నెహ్రూ, శ్రీ మొరార్జీ దేశాయి గారికి తెలియదా? దీన్ని గురించి ఆగస్టు 16 వతేదీన ప్రకటించిన నివేదికలో రిజర్వు బ్యాంకు ఏమని చెబుతూంది? 1958-59 కంటే 1959-60 లో షెడ్యూల్డు బ్యాంకులు ఇచ్చిన రుణాలు రెట్టింపు అయ్యాయని అందుచేత రెట్టింపు ద్రవ్యం చలామణీలోకి వచ్చిందనీ, ఇది చాలా అనారోగ్య కరపరిణామాలకు దారి తీసిందనీ ఒప్పుకున్నది. (1960 మార్చి నాటికి బ్యాంకుల ద్రవ్య చలామణీ రు 1127 కోట్లున్నది) అందుచేతనే ఈ బ్యాంకు రుణాలు అదుపులో పెట్టడానికి తాను అనేక చర్యలు తీసుకున్నట్టు రిజర్వు బ్యాంకు తెలియజేసింది ఈ చర్యలు ఎందుకూ కొరగాలేదనీ, బ్యాంకులు యథా ప్రకారం విచ్చలవిడిగా అప్పులు ఇస్తూనే ఉన్నాయనీ రిజర్వుబ్యాంకు లెక్కలే నిరూపిస్తున్నాయి బ్యాంకుల ద్రవ్యచలామణీ ఏమీ తగ్గలేదు

అదేవిధంగా సేర్ మార్కెట్ ధరలు విచ్చలవిడితనంగా పెరిగిపోతూ వచ్చాయనీ, 1960-61 బడ్జెట్ తర్వాత మరీ విచ్చలవిడితనంగా పెరిగిపోయాయనీ రిజర్వు బ్యాంకు నివేదిక ఒప్పుకుంటున్నది

ధరల పెరుగుదలకు దారి తీస్తున్న అతిముఖ్యమైన ఈ రెండు అంశాలను మనప్రధాని, ఆర్థిక మంత్రి ఎత్తిరేమి? ఇది దాస్తే దాగే విషయాలా?

2. ఇక రెండోవిషయం ప్రణాళికలకు అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెడుతున్న డబ్బుతరిగి ఏదోరూపంలో ప్రభుత్వం రాబట్టకపోతే ప్రజలచేతుల్లో డబ్బు ఎక్కువ వుంటుందనీ అందుచేత కొనుగోలుశక్తి ఎక్కువై ధరల పెరుగుదలకు ఇది దోహదం అవుతుందనీ ప్రధానీ, ఆర్థికమంత్రీ కూడా అంటున్నారు. నిజమే. కాని ఈ డబ్బు ఎవరిచేతుల్లో ఎక్కువ చేరుతూంది? కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు, పేద రైతాంగం చేతుల్లోనా? కాకేరు. ఫ్యాక్టరీ యజమానులు, పెద్దపెద్ద పెట్టుబడిదారులు, భూస్వాములు, వర్తకులు, కాంట్రాక్టర్లు మొదలైన వారిచేతుల్లో ఈ డబ్బులో అధికభాగం చేరుతూంది అందుచే వారిపై ప్రత్యక్ష పన్నులు పడేటట్టు ప్రభుత్వం చేయాలి కాని రెండు ప్రణాళిక కాలాల్లోను రానురాను ప్రజలపై పడే పరోక్షపు పన్నులను (ఎక్సైజు పన్నులను) ప్రభుత్వం హెచ్చించింది ఇందువలన రెండు విపత్తులు సంభవించాయి. ఒకటి. ఈ పరోక్షపుపన్నులవలన పంచదార, అగ్గిపెట్టెలు, కైర్లు, ట్యూబులు, వనస్పతి, పాదరక్షలు, వస్త్రాలు, డీజెల్ నూనె, పొగాకు మొదలైన అన్ని జీవితావసరస్తువులవధరలు పెరిగిపోయాయి ఈఅధిక ధరలవలన ప్రజల జీవిత దోచుకోబడ్డారా రెండు పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లు, భూస్వాములు మొదలైన ధనవంతవర్గాలచేతుల్లో డబ్బు ప్రభుత్వం తిరిగి తీసుకోవడమూ జరగలేదు రిజర్వు బ్యాంకు నివేదిక దీనిని స్పష్టంగా నిరూపించుతూంది "ప్రభుత్వం అనుసరించిన వివిధ విధానాల ఈ పథకం అమలు జరపడం అవసరమేనని చెప్పిన ప్రభుత్వం, తీరా ఆచరణ వచ్చేసరికి అమలు జరుపకుండా పోయింది ఆశోక్ మెహతా కమిటీ నియామకం, నివేదిక పూర్తిగా వ్యర్థమయ్యాయి. విచారణ పేరిట ఖర్చు భరించలేనంతడబ్బు కన్నిస్తున్నది గాని ఆ కమిటీ చేసిన అనేక ముఖ్య సూచనలు ప్రభుత్వం అవలంబించినట్లు కనబడదు ధరల స్థిరీకరణబోర్డును నెలకొల్పాలనీ, టోకువర్తకాన్ని క్రమంగా సమాజపరం చేయాలనీ మీరు సిఫారసు చేశారు కాని వీటిని ప్రభుత్వం అమలు జేయలేదు ఉత్పత్తిని అధికంచేయడం కోసం భూసంస్కరణలు అమలు జేయడం, ముందు అనుకున్న ఇతరకారణాలను అమలు జేయడం బదులు అమెరికా నుండి ఆహార ధాన్యాలను దిగుమతిచేసి కృత్రిమంగా 'ఆహార కొరత తీర్చాలని, ధరలు అదుపులో పెట్టాలని శ్రీ పాటిల్ బయలుదేరారు

ప్రధాని నెహ్రూ, శ్రీ మొరార్జీ దేశాయులు తాము మొదటి తలపెట్టిన ఆహార ధాన్యాల పథకానికి స్వస్తి చెప్పడంలేదనడానికా ఆహార ధాన్యాల ధరలు పెరిగినట్టు అంగీకరించరేమి?

ధరల స్థిరీకరణ చర్యలకు ఎవరు వ్యతిరేకులు?

ధరల పెరుగుదలకు గల ఈ వాస్తవమైన కారణాలను బైటపెట్టడం అంటే తమ వైఫల్యాలను ప్రజల ఎదుట చెప్పడానికి సంసిద్ధంగావాలి కాని ఆధైర్యం లేకనే మీరు ధరల పెరుగుదలకు డొంకతిరుగుడు కారణాలు, కుంటిసాకులు చెబుతున్నారు లేదా ప్రజలపైనే ఆరోపణ పెట్టుతున్నారు.

ఉదాహరణకు శ్రీ నెహ్రూ తమ మంత్రివర్గ సమావేశంలో అధికధరల వలన లాభపడుతున్నది దళారులేనని, వారిని తొలగించాలంటే సహకార సంఘాల ద్వారా పంపకం జరగాలనీ అన్నారు. దీనికి ఎవరు వ్యతిరేకం? ప్రజలు వ్యతిరేకులు కాదుగదా? మరిదీనిని ఎందుకు అమలు జరుపరు?

ఈ పరిశీలననుబట్టి మనకు బోధపడే కేమిటి? ధరలను స్థిరీకరించాలంటే బ్యాంకు వ్యాపారాన్ని రిజర్వుబ్యాంకు చర్యలద్వారా అదుపులోకి తెచ్చే యత్నాలు సరిపోవు బ్యాంకువ్యాపారాన్ని జాతీయం చేయాలి! దీనికి ఎవరు అనుకూలురు? ఎవరు వ్యతిరేకులు?

ఎవరైతే బ్యాంకు రుణాలద్వారా చట్టవ్యాపారాన్ని సాగించి అధిక లాభాన్ని సంపాదిస్తున్నారో, ఎవరు ఈ బ్యాంకుల వలన అధికలాభాలు పడించుతున్నారో, వారు వ్యతిరేకులు. అధికధరల వలన బాధపడే ఉద్యోగులతోనహా నూటికి 90 మంది అనుకూలురు!

ధరలను స్థిరీకరించాలంటే అదనపు ద్రవ్య చలామణిని అరికట్టాలి. ఈ అదనపు ద్రవ్యాన్ని చేతుల్లో పెట్టుకొన్న పారిశ్రామిక, వాణిజ్య భూస్వామ్య వర్గాలపై ప్రత్యక్ష పన్నులు విధించాలి దీనికి ఎవరు వ్యతిరేకులు? ప్రణాళికల వలన ఏదైనా అదనంగా ఉత్పత్తి జరిగితే, జాతీయ దాయం పెరిగితే అందువలన లాభపడే ధనాఢ్యవర్గాలు వ్యతిరేకం. ఉద్యోగులతోనహా నూటికి 90 మందిగా ఉండే ప్రజాసామాన్యం అనుకూలం

అదేవిధంగా రుణగ్రస్త ద్రవ్య విధానం తగ్గించి ప్రణాళికకు కావలసిన ఆర్థిక వనరులలో సింహభాగం పైకేటు బ్యాంకుల ద్రవ్యాన్ని, కంపెనీల రిజర్వులను, అనుకూల నిధులను వినియోగించడానికి ఎవరు వ్యతిరేకులు? నిస్సందేహంగా ఉద్యోగులుకాదు, ప్రజలూకాదు అత్యల్ప సంఖ్యాకులైన కంపెనీల యజమానులు!

టోకు వర్తకం క్రమక్రమంగా జాతీయం చేయడానికి ఎవరు వ్యతిరేకులు? ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం కేంద్రీకరించేయడానికి ఎవరు వ్యతిరేకులు? దళారీలు టోకు వర్తకులు తప్పితే అత్యధిక సంఖ్యాకులైన ప్రజలు మాత్రంకాదు, ఉద్యోగులూకాదు!

ప్రజల జీవనప్రమాణాలను పెంచడం, ఆదాయాల వ్యత్యాసాలను తగ్గించటం, ప్రణాళిక ప్రధానఆశయాలని, సోషలిస్టు సమాజస్థాపనే ప్రణాళికల లక్ష్యమని శ్రీ నెహ్రూ అనేక ప్రభుత్వము చెబుతున్నారు కదా, మరి ధరలస్థిరీకరణకు తీసుకోవలసిన పైవర్గాలన్నీ ప్రణాళిక ఆశయాలకు లక్ష్యాలకు అనుగుణ్యమైనవా? వ్యతిరేకమైనవా? రెండు పంచవర్షప్రణాళికలు గడిచిపోయినప్పటికీ ఈ చర్యలను ఎందుకు తీసుకోలేదు? ఇదే నేటి ప్రధాన సమస్య!

మన దేశంలో ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధాన